హైదరాబాద్ వార్త

రిపబ్లిక్ డే రిహార్సల్స్

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త గణతంత్ర దినోత్సవాలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సిద్ధమవుతోంది. ఈనెల 26న రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకుని రిహార్సల్స్ ప్రారంభమయ్యాయి. అశ్విక, పదాతి దళాలు, వివిధ పోలీస్ బెటాలియన్లు, ఎన్‌సిసి క్యాడెట్లు, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌దళాలు, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు రిహార్సల్స్‌లో పాల్గొన్నారు.

అగ్గి..బుగ్గి ఆగట్లే..!

-నిబంధనలంటే నిలువునా నిర్లక్ష్యం
-అనుమతులు లేకుండానే వ్యాపారాలు
-ఫైర్‌సేఫ్టీ లేకున్నా పట్టించుకోని యంత్రాంగం
-ప్రమాదాలు జరిగినప్పుడే హడావిడి చేస్తున్న అధికారులు

నాంపల్లిలో ఫర్నిచర్ దుకాణంలో ఎగిసిపడుతున్న మంటలు

నాంపల్లి అగ్నిప్రమాద ఘటనను పరిశీలిస్తున్న సిపి సజ్జనార్

హైదరాబాద్, జనవరి 24 ,ప్రభాతవార్త: ఇటీవల జరుగుతున్న వరుస అగ్ని ప్రమాదాలను చూస్తే వ్యాపార కేంద్రాల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తుంది. ప్రభుత్వం సూచించే రక్షణ చర్యలు పెడచెవిన పెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేసే అధికారయంత్రాంగం రెండు మూడు రోజుల కనిపించి మళ్లీ వదిలేయడం పరిపాటిగా మారింది. షార్ట్ సరూ ్కట్,ఇతర చిన్నపాటి అజాగ్రత్తలు కారణంగా భారీ అగ్రిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నరగంలో తరుచూ ఇలాంటి అగ్నిప్రమాదాలు జరుగుతున్నా చర్యల్లో మాత్రం సబంధిత యంత్రాంగం విఫలమౌవుతోంది. ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేసి ఆర్వాత మరిచిపోతున్నారు. గోడౌన్ల నుంచి హాస్పిటళ్లు, హోటళ్లు, మాల్స్,మల్టీ ప్లెక్స్‌దాకా ఇదే పరిస్థితి. వివిధ విభాగాలఅధికారులు సిబ్బందికి పొంచిఉన్న ప్రమాదాల గురించి తెలిసినా చర్యలు తీసుకోలేకపోతున్నారు .పురాతణ భవనాల నుంచి కొత్త బిల్డింగ్‌ల వరకు ఇదే పరిస్థితి నెలకొంది. ఈభవనాలకు ఫైర్ సేఫ్టీ ఏర్పాటు లేకపోవడం ఉనా ్న పనిచేయకపోవడం ఇలాంటి ఘట నలు జరిగినప్పుడు వెలుగుచూస్తున్నాయి. ప్రమాదాలు జరిగితే ఫైరింజన్‌లు, అంబులెన్స్‌లు సైతం వెళ్లలేని ఇరుకు గల్లీల్లో అనుమతుల్లేకుండానే గోడౌన్ల ఏర్పాటు చేసుకుంటున్నారు. గతంలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భారీ అగ్నిప్రమాదం, నాంపల్లిలోని ఖాన్ లతీఫ్‌ఖాన్ బిల్డింగ్,అలాగే గుల్జార్ హౌజ్‌లో జరిగిన ప్రమాదాలు ఎన్నో పాఠాయి నేర్పాయి. తాజాగా నగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లి ప్రాంతం భారీ అగ్నిప్రమాదంతో ఉలిక్కిపడింది. స్థానిక ఫర్నిచర్ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. నివాస, వాణిజ్య భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో మొదలైన ఈ మంటలు.. నిమిషాల వ్యవధిలోనే ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. ఫర్నిచర్ తయారీలో వాడే రసాయనాలు, ఫోమ్, కలప ఉండటంతో దట్టమైన పొగ, మంటలు వేగంగా పై అంతస్తులకు వ్యాపించాయి. ప్రమాద సమయంలో నాలుగు అంతస్తుల భవనంలో ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం ఆరుగురు వ్యక్తులు చిక్కుకున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ నుండి దట్టమైన పొగలు రావడంతో వారు బయటకు రాలేక పై అంతస్తుల్లోనే ఉండిపోయారు. స్థానికుల ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్లతో రంగంలోకి దిగారు. గాలి పీల్చుకోవడం ఇబ్బందిగా మారడంతో లోపల ఉన్న వారి పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా మారింది.

గ్రేటర్‌లో అధికారిక లెక్కల ప్రకారం దాదాపు 40వేల వాణిజ్య భవనాలు ఉన్నాయి. ఇందులో ఫైర్‌సేఫ్టీ ఉన్నవి 8నుంచి10 వేలలోపు మాత్రమే. దాదాపు 30వేలకుపైగా భవనాల్లో అధికారికంగా అగ్నిమాపక ఏర్పాట్లు లేవు. అనధికారికంగా వీటి సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. వినియోగం, విస్తీర్ణాన్ని బట్టి 1000 చదరపు మీటర్లు,నిర్ణీత అంతస్తులు దాటిని భవనాల్లో ఫైర్‌సేఫ్టీ తప్పనిసరి. కానీ నగరంలో ఆపరిస్థితి లేదు. ఫైర్‌సేఫ్టీ ఉన్న భవనాల్లో నిర్వాహణ లోపంతో వినియోగించలేని పరిస్థితి. ప్లాన్ ప్రకారం భవనం నిర్మించారా..ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు ఉన్నాయా అనేది పరిశీలించాకే పట్టణ ప్రణాళికా విభాగం నివాసయోగ్య పత్రం (ఓసి) జారీ చేయాలి,కానీ దీనికి విరుద్ధంగా ఓసీలు ఇస్తున్నారు. దీంతో అగ్నిప్రమాదం జరిగితే క్షణాల్లోనే తీవ్రత పెరుగుతోంది. నిర్ణీత స్థాయి విస్తీర్ణం, ఎత్తు దాటిన భవనాల్లో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు నియంత్రించేలా ఫైర్ ఎగ్జిట్వింగషర్లు, ఫైర్ హైడ్రెంట్లు, స్ప్రింక్లింగ్ సిస్టమ్, హోస్ రీల్స్,ఫైర్ అలారం ఏర్పాటు చేయాలి. మెజార్టీ భవనాల్లో నివారణ చర్యలు కనిపించడం లేదు.అధికారులు స్పందించి ఇలాంటి వ్యాపార సముదాయాలపై చర్యలు తీసుకోవాలని ఎలాంటి ప్రాణనష్టాలు జరగముందే మెల్కొనాల్సిన అవసరముందని పలువురు తెలుపుతున్నారు.

హరిత ప్రియులతో హార్టీకల్చర్ షో సందడి

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త : కాంక్రీట్ జంగిలంగా మారుతున్న నగర జీవనంలో పచ్చదనం, ప్రకృతి సౌందర్యానికి ఆకాంక్షపడుతున్నవారికి గుడ్‌న్యూస్. హైదరాబాద్‌లోని ఐమాక్స్ సమీపంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన 19వ గ్రాండ్ నర్సరీ మేళా ఆకట్టుకుంటోంది. గ్రీనరీ ప్రియులు, సందర్శకుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ఈ మేళా ప్రత్యేక ఆకర్షణగా అగ్రి, హార్టీకల్చర్ షో నిర్వహిస్తున్నారు. నగరంలో టెర్రస్ గార్డెనింగ్, గ్రీనరీ అవసరం పెరిగిన నేపథ్యంలో జరుగుతున్న ఈ ప్రదర్శనకు అనూహ్య స్పందన లభిస్తోంది. సందర్శకులు పెద్ద ఎత్తున తరలివచ్చి వివిధ రకాల మొక్కలు, పూల మొక్కలు, గార్డెనింగ్ సామగ్రిని కొనుగోలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన నర్సరీ ఉత్పత్తులతో ఈ మేళా కొలువుదీరింది. ఈ మేళాలో 120 స్టాల్స్ ఏర్పాటు చేశారు. కోల్‌కతా, ఢిల్లీ, హర్యానా, ముంబై, బెంగళూరు, ఆంధ్ర ప్రదేశ్, పుణె, షిర్డీ, కడియం, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చిన అరుదైన, ఎక్సాటిక్ మొక్కలు అందుబాటులో ఉన్నాయి. మెడిసినల్ ప్లాంట్స్, కిచెన్ గార్డెన్ మొక్కలు, అవుట్‌డోర్ ప్లాంట్స్, బల్బ్ రకాలు, సీడ్స్, ఇండోర్ ప్లాంట్స్, ఆడేనియం, బోన్సాయ్, క్రీపర్స్, ఫ్లవరింగ్ ప్లాంట్స్, ఫ్రూట్ ప్లాంట్స్, ఇంపోర్టెడ్ వేరైటీలు ప్రదర్శిస్తున్నారు.దేశంలో అందుబాటులో ఉన్న అన్ని రకాల అరుదైన పూల మొక్కలు ఇక్కడ చూడవచ్చు.టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్ వంటి ఆధునిక, సరికొత్త గార్డెనింగ్ పద్ధతులను ప్రదర్శిస్తున్నారు.బోన్సాయ్ గార్డెన్‌కు సంబంధించిన అలంకరణ సామగ్రి, డెకరేషన్ మెటీరియల్ ఆకట్టుకుంటున్నాయి.మేళా ఇన్‌చార్జీ ఖాలీద్ అహ్మద్ మాట్లాడుతూ, ఈనెల 26 వరకు ఉదయం9గంటల నుంచి రాత్రి9 గంటల వరకు సందర్శకులకు నర్సరీ షో అందుబాటులో ఉంటుందన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

-హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సర్టిఫికెట్లను ప్రధానం చేస్తున్న హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

చిక్కడపల్లి జనవరి 24,ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాల నివారణ బాధ్యత కేవలం యంత్రాంగంపైనే కాకుండా, పౌరులందరిపై ఉందని హైదరాబాద్ నగర కలెక్టర్ హరిచందన దాసరి పేర్కొన్నారు. శనివారం ముషీరాబాద్ డిపోలో తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గించారు. జాగ్రత్తలు తప్పనిసరి: రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. డ్రైవర్లపై అవగాహన: ప్రమాదాలు అనగానే కేవలం బస్సు డ్రైవర్ల నిరక్ష్యం అని భావించడం సరికాదని, గణాంకాల ప్రకారం కేవలం ఒక శాతం ప్రమాదాలు మాత్రమే వారి వల్ల జరుగుతున్నాయని ఆమె స్పష్టం చేశారు. హెల్మెట్ ధారణ: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది ప్రాణరక్షణకు కవచమని పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా ఎలాంటి ప్రమాదాలు చేయకుండా బస్సులను నడుపుతున్న డ్రైవర్ల ను ఆమె కొనియాడారు. వారి అంకితభావం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా, సుదీర్ఘ కాలం ప్రమాద రహితంగా వాహనాలను నడిపిన డ్రైవర్లకు కలెక్టర్ అవార్డులను అందజేశారు. అలాగే రోడ్డు భద్రతపై పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సి. రమేష్, ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడి ఎం. రాజశేఖర్, ఆర్ఎం హెచ్.ఆర్. సుధా పరిమళ, ముషీరాబాద్ డిపో మేనేజర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూధన్‌రెడ్డి మృతి

సైదాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూధన్‌రెడ్డి శనివారం సాయంత్రం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన వారం రోజుల క్రితం నానక్‌రామ్ గూడలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. అప్పటి నుండి ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యం శనివారం సాయంత్రం మరింత విషమించడంతో మృతి చెందారు. చంపాపేట కార్పొరేటర్ గా ఉన్న వంగ మధుసూధన్‌రెడ్డి పదవి కాలం ఫిబ్రవరి పదవ తేదీతో ముగియనుండగా అకస్మాత్తుగా మృతి చెందడం అందరిని శోకసముద్రంలో ముంచివేసింది.

గతంలో కౌన్సిలర్..ఇప్పుడు కార్పొరేటర్

2000 నుండి 2005 సంవత్సరం వరకు కర్మన్‌ఘాట్ కార్పొరేటర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన వంగ మధుసూధన్‌రెడ్డి ప్రస్తుతం చంపాపేట డివిజన్ కార్పొరేటర్‌గా ఉన్నారు. మరి కొద్ది రోజుల్లోనే కార్పొరేటర్‌గా అయిదేళ్ల పదవి కాలం పూర్తికానున్న సమయంలోనే అకస్మాత్తుగా మృతి చెందారు.

బిజెపిలో బలమైన నాయకుడిగా..

కర్మన్‌ఘాట్ గ్రామానికి చెందిన వంగ మధుసూధన్‌రెడ్డి ఎల్‌బినగర్ నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో బలమైన బిజెపి నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. గత శాసనసభ ఎన్నికల్లో ఎల్‌బినగర్ నియోజకవర్గం నుండి టికెట్ దక్కించుకోవడానికి చివరి వరకు గట్టి ప్రయత్నం చేశారు. వంగ మధుసూధన్‌రెడ్డికి ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు.

శోకసముద్రంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు

కార్పొరేటర్ వంగ మధుసూధన్‌రెడ్డి మరణవార్త తెలుసుకున్న ఎల్‌బినగర్ నియోజకర్గంబిజెపి నాయకులు, కార్యకర్తలు శకసముద్రంలో మునిగిపోయారు.

ఇద్దరు బిజెపి కార్పొరేటర్లు అనారోగ్యంతోనే....

ఎల్‌బినగర్ నియోజకవర్గానికి చెందిన ఇద్దరు బిజెపి కార్పొరేటర్లు అనారోగ్యంతోనే మృతి చెందడం స్థానిక బిజెపి నాయకులను కలచివేస్తుంది. కార్పొరేటర్ ఎన్నికల ఫలితాల ప్రకటన తర్వాత ప్రమాణ స్వీకారం జరుగకముందే లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ఆకుల రమేష్ గౌడ్ అప్పట్లో మృతి చెందారు. పదవి కాలం మరికొద్ది రోజుల్లో ముగియనుందనగా చంపాపేట కార్పొరేటర్ వంగ మధుసూధన్‌రెడ్డి మృతి చెందడం స్థానిక బిజెపి నాయకులను, కార్యకర్తలను ఆందోళనకు గురిచేస్తుంది. ఇద్దరు కార్పొరేటర్లు అనారోగ్యం బారిన పడి మృతి చెందడం వారిని శోక సముద్రంలో ముంచి వేసింది.

కంటోన్మెంట్ జిహెచ్ఎంసిలో విలీనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం : ఎంపి అనిల్ కుమార్ యాదవ్



ఎమ్మెల్యే శ్రీగణేష్ దీక్షకు సంఘీ భావం తెలుపుతున్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డులో కొనసాగుతున్న నామినేటెడ్ వ్యవస్థను రద్దు చేసి కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని రాజ్య సభ సభ్యుడు ఎం.అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ తలపెట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ వచ్చి సంఘీ భావాన్ని తెలిపారు. ఎమ్మెల్యే చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు ప్రజల నుంచి మద్ధతు వస్తుందన్నారు. ఈ అంశాన్ని రాహుల్ గాంధీతో చర్చించి పార్లమెంట్‌లో ప్రస్తావించి సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రజల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి జిహెచ్ఎంసిలో విలీనం అయ్యేలా కృషి చేస్తామన్నారు.

చెత్త డంపింగ్ యార్డ్‌లో పడి జిహెచ్ఎంసి కార్మికుడు మృతి

యూసుఫ్‌గూడ, జనవరి 24, ప్రభాతవార్త : జూబ్లిహిల్స్ నియోజకవర్గం యూసుఫ్‌గూడలో విషాదం చోటు చేసుకుంది. చెత్త డంపింగ్ యార్డ్‌లో చెత్త తొలగించే మిషన్‌లో పడి జిహెచ్ఎమ్‌సి కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన శనివారం తెల్లవారు జామున 5గంటలకు యూసుఫ్‌గూడ డంపింగ్ యార్డ్ వద్ద జరిగింది. ఉదయం చెత్త తొలగించే క్రమంలో లారీ డోర్ విఫలం అయింది. ఇంతలో అతడి కాలు జారి చెత్తను తొలగించే మిషన్ అతడిని లోపలికి లాగేసుకుంది. తోటి కార్మికులు ఇది గ్రహించి బయటకు తీసేలోపు అతడు చనిపోయాడు. మృతుడిది ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా తుగ్గలి మండలం పగిడిరాయి వాసిగా గుర్తించారు. అయితే రామ్‌కీ సంస్థ నిర్లక్ష్యం వల్లే కార్మికుడు చనిపోయాడని యూసుఫ్‌గూడ డంపింగ్ యార్డ్ వద్ద నిధులు బహిష్కరించి జిహెచ్ఎమ్‌సి స్వచ్ఛ కార్మికులు ఆందోళనకు దిగారు. యాజమాన్యం న్యాయం చేసేవరకు ఆందోళన విరమించేది లేదని నిరసన వ్యక్తం చేశారు.

కేంద్రంలో క్రమం తప్పకుండా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

- నియామక పత్రాలు అందజేసిన కిషన్‌రెడ్డి

చాంద్రాయణగుట్ట సీఆర్‌ఎఫ్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఐజి గణేష్ చంద్ర పది

చాంద్రాయణగుట్ట, జనవరి 24, ప్రభాతవార్త : కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోది ప్రభుత్వం క్రమం తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేస్తుందని కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం సీఆర్‌పీఎఫ్ చాంద్రాయణగుట్ట గ్రూప్ సెంటర్లో నిర్వహించిన ఉద్యోగమేళాలో సుమారు 213 మంది ఉద్యోగార్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై బాధ్యత పెరిగిందన్నారు. గతంలో ఉత్తరాలు మాత్రమే బట్వాడా చేసిన పోస్టుమెన్ ఇప్పుడు ఎన్నో పనులు చేస్తున్నారన్నారు. జాతీయ బ్యాంకులలో సుమారు 55 కోట్ల జనధన్ ఖాతాలు కొత్తగా వచ్చాయని, వాటిని ఉద్యోగులు ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు తగిన విధంగా శిక్షణ నిచ్చి అనేక అదనపు, నూతన సేవలు అందిస్తున్నారన్నారు. కేంద్రంలోని వివిధ శాఖలలో ఏర్పడుతున్న ఖాళీలను అవసరం మేరకు భర్తీ చేస్తున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో స్టార్టప్, స్టాండప్ కంపెనీలలో ప్రైవేటు ఉద్యోగాలు పెరుగుతాయన్నారు. బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తదితరులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేసి చిన్న చిన్న స్టార్టప్ కంపెనీలు పెట్టుకునేలా ప్రోత్సహిస్తామన్నారు. గతంలో ఉన్న 150 కంపెనీల స్థానంలో నేడు లక్షా 50వేల స్టార్టప్ కంపెనీలు పనిచేస్తున్నాయన్నారు. ఒక్క ఫిన్‌టెక్ ఉత్పత్తులు 20వేల స్టార్టప్ కంపెనీలు తయ్యారు చేస్తున్నట్లు వివరించారు. గతంలో 90 శాతం దిగుమతి చేసుకునేవారమన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా అత్యధిక రక్షణ ఉత్పత్తులను మనమే తయ్యారు చేసుకోవాలనేది ప్రధాని ఉద్దేశమన్నారు. ఇతర దేశాలకు ఉత్పత్తి చేసే స్థాయికి వెళుతున్నామన్నారు. మేక్ ఇండియా, మేడిన్ ఇండియాలో కొంత మార్పు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇతర దేశాల ఉత్పత్తులపై ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ఐజి డాక్టర్ గణేష్ చంద్ర పది, డీఐజీపీ ఉదయ్ భాస్కర్ బిల్లాలు కేంద్ర మంత్రికి కిషన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్లు మోహన్‌దాస్ హెచ్. కోబ్రగేడ్, ఓం హరి, సీఓ వైభవ్ శ్రీవాత్సవ్, డిప్యూటీ కమాండెంట్ పి.చంద్ర శేఖరన్, ఉద్యోగార్థు, తల్లిదండ్రులు, ప్రభుత్వ వివిధ విభాగాల, సీఆర్‌పీఎఫ్ అధికారులు, జవాన్లు కలిపి 450 మంది పాల్గొన్నారు.

ప్రాచీన నృత్యకళారూపం ఆంధ్రనాట్య వైభవం

ఆంధ్రనాట్య వైభవం నృత్యకళా రూపంలో ఒక దృశ్యం

నాంపల్లి, జనవరి 24 ప్రభాతవార్త : తెలుగునేల, యావత్‌జాతి గర్వించదగ్గ అత్యంతనప్రాచీన నృత్య కళారూపం ఆంధ్రనాట్యం సంప్రదాయాన్ని భావితరాలకు అందించే లక్ష్యంతో ఆంధ్రనాట్య వైభవం అద్భుతంగా ప్రదర్శింపబడింది. స్వరనర్తన సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకురాలు పద్మమోహన్ దెందులూరి, నవత కర్నాటిల నిర్వహణలో శనివారం రాత్రి నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఆంధ్రనాట్య పునరుద్ధరణకర్త, భరతకళాప్రపూర్ణ, పద్మశ్రీ డా. నటరాజ రామకృష్ణ విశిష్ట సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రనాట్య గురువు అభినవ సత్యభామ కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డా. కళాకృష్ణ పర్యవేక్షణలో కళాకారులు ఆంధ్రనాట్య వైభవంలో ముందుగా సంప్రదాయబద్ధమైన స్వాగత నృత్యం కుంభహారతితో ప్రారంభించి వినాయకస్తుతితో కూడిన నృత్యం ఆనందనర్తన గణపతి; శివతత్వాన్ని చాటిచెప్పే నీలకంఠ మహాదేవ; శ్రీకృష్ణ లీలలను ప్రతిబింబించే తరంగం నీలమేఘ శరీర; ఆంధ్రనాట్యంలోని లాస్య సంప్రదాయాన్ని చాటిచెప్పే నవజ నార్ధన పారిజాతం అంశాలను అద్భుతంగా ప్రదర్శించి ప్రశంసలందుకున్నారు. నట్టువాంగం, కొరియోగ్రఫీ గురు కళాకృష్ణ, రమా జగన్నాథం గాత్రం, బి.జనార్ధన్ మృదంగం, వాసు మహవాది వయోలిన్, డి.దత్తాత్రేయ వేణువులతో అద్భుత వాద్యసహకారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న డా. డి.నళినీమోహన్, బి.శ్రీకాంత్, గంధం బి.శంకరరావు, సంస్థ కార్యవర్గ సభ్యులతో స్వరనర్తన సంస్థ అథర్వ పేరుతో ఏర్పాటు చేసిన స్కాలర్ షిప్‌ను తెలుగు విశ్వవిద్యాలయంలో ఆంధ్రనాట్యంలో ఎం.ఎ అభ్యసిస్తున్న విద్యార్థి సాయికుమార్ గరినెకు అందజేశారు.

మాలలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వం సవరణ చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న కరణం కిషన్

సైఫాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: రాష్ట్రంలో జరిగిన ఎస్సీ వర్గీకరణలో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3లో మాలలకు, ఉప కులాలకు జరుగుతున్న అన్యాయాలను నివారించేందుకు, మహిళా రిజర్వేషన్‌లలో రోస్టర్ పాయింట్‌లో సవరణ చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కరణం కిషన్, ప్రధాన కార్యదర్శి మన్నె రంగ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌లో, విద్యా సంస్థల ప్రవేశంలో మాలలకు తీవ్రంగా అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఫోరెన్సిక్స్ ల్యాబరేటరీ నోటిఫికేషన్‌లో మొత్తం 60 పోస్టులలో గ్రూప్-3 కేటగిరిలో ఒక్క పోస్టు కూడా రాలేదని, ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రభుత్వం ఒక వర్గానికి కొమ్ముకాస్తు, మరొక వర్గాన్ని పూర్తిగా వెనుకకు నెట్టడం దారుణమని విచారం వ్యక్తం చేశారు. రోస్టర్ పాయింట్‌లను సవరించి మాలలు, ఉప కులాలకు విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశం కల్పించాలని వారు సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు.

కార్పొరేటర్ చొరవతో పవర్ బోర్ రిపేర్ పనులు పూర్తి

పవర్ బోర్ పనులను పరిశీలిస్తున్న బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్

చిక్కడపల్లి జనవరి 24 (ప్రభాతవార్త) : గాంధీనగర్ డివిజన్ లోని టీ ఆర్ టి బస్తీ దవాఖాన పవర్ బోర్ రిపేర్ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ చొరవతో పూర్తి అయ్యాయి. గత కొంత కాలంగా "పవర్ బోర్" పనిచేయకుండా పోయిందని, బస్తీ దవాఖాన, టీఆర్టి గ్రౌండ్ నిర్వాహకులకు, స్థానికులకు నీరు లేక ఇబ్బంది కారణంగా మారిందని స్థానికులు కార్పొరేటర్ కు ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించి జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి "పవర్ బోర్ రిపేర్" పనులు చేయించారు. శనివారం కార్పొరేటర్ సూచనల మేరకు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ , బిజెపి సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్ సిబ్బంది నిర్వహించిన రిపేర్ పనులను పర్యవేక్షించారు. కార్పొరేటర్ ప్రత్యేక చొరవతో సమస్యను పరిష్కారించినందుకు స్థానికులు ప్రకాష్ చారి, సూర్య కుమార్, దశరథ్, బస్తీ దవాఖాన సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

సిసి రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన కార్పొరేటర్

సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

చిక్కడపల్లి జనవరి 24 ప్రభాతవార్త : గాంధీనగర్ డివిజన్ పరిధిలోని పాత మయూరి థియేటర్ లేన్ లో భాగ్యనగర్ కాంప్లెక్స్ అపార్ట్మెంట్ నుండి మెయిన్ రోడ్డు వరకు సుమారు రూ: 22లక్షల జి హెచ్ఎంసి నిధులతో కొనసాగు తున్న నూతన సి సి రోడ్డు నిర్మాణం పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏ ఈ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, స్థానిక అపార్ట్మెంట్ వాసులతో కలిసి పర్యవేక్షించారు. నూతన సిసి రోడ్డు నిర్మాణం నాణ్యత పరిమాణాలను పాటిస్తూ, వేగవంతంగా పనులు పూర్తి చేసి, మరో పది రోజుల్లో నూతన రోడ్డు ప్రజల అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానికంగా వున్న సమస్యలను రోడ్డు నిర్మాణం పనులతో పాటు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నమని స్థానిక అపార్ట్మెంట్స్ వాసులకు కార్పొరేటర్ వివరించారు. కార్యక్రమంలో సుదర్శన్ ఎలైట్, భాగ్యనగర్ కాంప్లెక్స్ అపార్ట్మెంట్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ వాసులు ఇ.ప్రవణ్ కుమార్, శేషు, అశోక్ బాజ్జ, జ్యోతి రెడ్డి, అంజన పాల్గొన్నారు.

శంకరాచార్యకు యుపి ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పాలి

సమావేశంలో మాట్లాడుతున్న చతుర్వేది

సైఫాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: ఇటీవల ప్రయోగరాజ్‌లో పీఠాధిపతి శంకరాచార్య, ఆయన శిష్యులు, వేద పాఠశాల విద్యార్థులపై ఉత్తరప్రదేశ్ పోలీసులు అడ్డుకుని దాడి చేయడాన్ని వేదిక్ గ్లోబల్ ఫౌండేషన్ తీవ్రంగా ఖండించింది. తక్షణమే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం శంకరాచార్యకు క్షమాపణ చెప్పాలని ఫౌండేషన్ డిమాండ్ చేసింది. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్రకుమార్ చతుర్వేది, సంయుక్త కార్యదర్శి శివరాంప్రసాద్, సభ్యులు సీతాదామోదర్‌రెడ్డి, వీరారెడ్డి మాట్లాడుతూ మౌని అమవాస్యను పురస్కరించుకుని ప్రయోగరాజ్‌లో స్నానం అచరించేందుకు ఈ నెల 18న శంకరాచార్య తన శిష్యబృందం, వేద విద్యార్థులతో కలిసి పల్లకిలో వెళుతుండగా పోలీసుల అడ్డుకుని పల్లకిలో కాకుండా నడిచివెళ్ళమని ఆదేశాలు జారీ చేశారని ఆరోపించారు. అంతేకాకుండా శంకరాచార్య, శిష్యబృందం, విద్యార్థులపై పోలీసులు దాడి చేసి నానా బూతులు తిట్టడం జరిగిందని వారు ఆరోపించారు. ఈ దాడులకు వ్యతిరేకంగా శంకరాచార్య, మిగిలిన వారందరూ నిరాహారదీక్ష చేపట్టడం జరిగిందని, తక్షణమే ప్రభుత్వం వారికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

వనపర్తి ఐటీ హబ్ నిర్మాణానికి టెండర్లు పిలిచిన ప్రభుత్వం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.చిన్నారెడ్డి హర్షం

బేగంపేట జనవరి 24,ప్రభాతవార్త

వనపర్తి పట్టణ శివారులోని నాగారం గ్రామంలో రూ 11.35కోట్ల వ్యయంతో ఐటీ హబ్ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం టెండర్ పిలవడం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేసారు. ఐటీ హబ్ నిర్మాణంతో వనపర్తి జిల్లా యువతకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ఆయన అన్నారు. ఆసక్తి ఉన్న వనపర్తి ప్రాంత ఔత్సాహికులు ఫిబ్రవరి 9వతేదీ లోగా టెండర్ బిడ్ లో పాల్గొని ఐటీ హబ్ నిర్మాణానికి కృషి చేయాలని చిన్నారెడ్డి కోరారు.

తొలి తరం తెలంగాణ విప్లవయోధులు : డా. ఏనుగు నరసింహారెడ్డి

రవీంద్రభారతి, జనవరి 24 ప్రభాతవార్త : 1953లో ఎం.ఆర్.నాగం రచించిన తెలంగాణ విప్లవయోధులు తొలి తెలంగాణ నవల అని, తెలంగాణ చరిత్రకు సంబంధించి తెలంగాణ సాయుధ పోరాటం గురించిన అనేక వెలుగుచూడని అంశాలు ఈ నవలలో ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. రజాకార్ల దురాగతాలు, సామాజిక పరిస్థితులు, సామాన్యజనం ఎదుర్కొన్న కష్టాలు వేదనలు, పార్టీల వైఖరులు స్పష్టంగా కనబడతాయన్నారు. ఏడు దశాబ్దాలకుపైగా ఎక్కడా లభించిని విలువైన రచనను నేటితరానికి అందించడం, చరిత్రలో కలిసిపోతున్న చారిత్రక సాక్ష్యాన్ని తిరిగి వెలుగులోకి తేవడం హర్షదాయకమన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి సభాధ్యక్షతన రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జరిగిన

తెలంగాణ విప్లవయోధులు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నరసింహారెడ్డి, బాలాచారి, సిధారెడ్డి, శ్రీనివాస్ తదితర అతిథులు

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. ఏనుగు నరసింహారెడ్డి విశిష్ట అతిథులు డా. నందిని సిధారెడ్డి, డా. సంగిశెట్టి శ్రీనివాస్, డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డి, హెచ్.రమేష్‌బాబు, కె.పి.అశోక్‌కుమార్, జ్వలిత, సుమతి తదితరులతో కలిసి తెలంగాణ విప్లవయోధులు పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. తొలిప్రతిని రచయిత సతీమణి నాగం సుశీలమ్మకు అందించారు. ఈ నవలకు సంబంధించిన సమాచారాన్ని డా. సంగిశెట్టి శ్రీనివాస్ సేకరించారు.

పౌర సమస్యలపై చర్చించిన కాలనీ సంఘాల ప్రతినిధుల బృందం

- ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు కృషి : వంశీ

నార్సింగి, జనవరి 24 ప్రభాతవార్త : మణికొండ ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ ఆధ్వర్యంలో శనివారం నేచర్ వాక్ గేటెడ్ కమ్యూనిటీలో కాలనీ సంఘాల ప్రతినిధుల బృందం సమావేశమైంది. వచ్చే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇప్పటి నుంచే అధికారులను అప్రమత్తం చేయాలన్న సంకల్పంతో ఈ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అర్వపల్లి వంశీ మాట్లాడుతూ ఆక్రమ ఆక్రమణల తొలగింపు, నీటి ట్యాంకర్ల సంఖ్య పెంపు, నీటి సరఫరా సమయంను 7.గంటల నుంచి 11.గంటల వరకు పొడగించడం, అగ్ని ప్రమాదాలపై అవగాహన, మాక్‌డ్రిల్స్, కొత్త రోడ్లు, ప్యాచ్‌వర్క్స్, వీధి దీపాలు, పార్కుల్లో జిమ్ పరికరాలు, రెస్టురూంలు వంటి అంశాలపై కాలనీ సంఘం ప్రతినిధులతో చర్చించామన్నారు. అక్రమ ఆక్రమణలతో రోడ్లు కుంచించుకుపోయి ట్రాఫిక్‌జాం అవుతుందని, తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అక్రమ ఆక్రమణలు తొలగించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, ఆదివారం నుంచి సిబ్బందిని పంపిస్తామని

మణికొండ అల్కాపూర్ టౌన్‌షిప్ నేచర్ వాక్ గేటెడ్ కమ్యూనిటీలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ప్రతినిధుల దృశ్యం.

మాటిచ్చినట్లు వివరించారు. నీటి సరఫరా మెరుగు పరిచేందుకు జలమండలి అధికారులను కలిశామని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్తుందని వంశీ వివరించారు. అల్కాపూర్ టౌన్‌షిప్ అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు మా కమిటీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు శంకర్‌దేవ్, శశి, శేఖర్, శ్రీధర్, ప్రదీప్‌రెడ్డి, సంతోష్, నాగార్జున, పవన్, శ్రీనివాస్‌రెడ్డి, కిషన్, మహేందర్‌చారి పాల్గొన్నారు.

జన్మభూమి కాలనీ సమస్యల పరిష్కారం కోసం శాయశక్తుల కృషి : కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, జనవరి 24, ప్రభాతవార్త : జన్మభూమి కాలనీలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు, కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జన్మభూమి కాలనీలో కొంతమేర డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కాలనీలో కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు కావాలని కాలనీ వాసులు కార్పొరేటర్‌కి తెలియచేయగా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే కరెంటు పోల్స్ అమర్చి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, బోయకిషన్, గోపాల్, పోశెట్టిగౌడ్, రెహ్మాన్, గోపి, గురుమూర్తి, కుమార్, తిరుపతి, మల్లేష్, నాగేష్, షేక్ షా వలి, గౌస్, నరసింహ రాజు, పెంటయ్య, బాలకృష్ణ, శేఖర్, ఆంజనేయులు, చందు, లాలు, గౌడ్, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్, రవీందర్, ఖలీమ్. జి.ఎచ్.ఎమ్.సి అధికారులు ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యు బి డి నాగరాణి, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ వెంకటరెడ్డి, మల్లేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాలనీ వాసులతో మాట్లాడుతున్న కార్పొరేరట్ వెంకటేష్ గౌడ్

విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు : జిల్లా సంరక్షణ అధికారి శ్రీనివాస్

చార్మినార్, జనవరి 24 ప్రభాతవార్త : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, బాలికలు కష్టపడి చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని హైదరాబాద్ జిల్లా పిల్లల రక్షణ అధికారి ఎం. శ్రీనివాస్ అన్నారు. సుల్తాన్‌షాహిలో శనివారం షహీన్ రిసోర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్ అధ్యక్షురాలు జమీలా నిశాత్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఒంటరిగా ఉన్న 700 మంది పిల్లలకు ప్రభుత్వం నాలుగు వేల రూపాయాల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదని తెలిపారు. న్యాయవాదులు జగదాంబ, మహాలక్ష్మీలు మాట్లాడుతూ బాలికలకు అన్ని రంగాలలోను సమాన అవకాశాలను కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. బాలికలు భయపడకుండ ధైర్యంతో అన్ని రంగాలలోను చురుకుగా పాల్గొనాలని వారు తెలిపారు. షహీన్ రిసోర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు

జాతీయ బాలిక దినోత్సవంలో పాల్గొన్న న్యాయవాదులు, షహీన్ రిసోర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు జమీలా నిశాత్

జమీలా నిశాత్ మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, భద్రత, విద్యతో పాటు పలు అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎజాజ్ అలీ ఖురేషీ, జగదాంబ, మహలక్ష్మీతో పాటు పలువురు పాల్గొన్నారు. కాగా జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలకు వస్తువులు పంపిణీ చేశారు.

ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి హైదరాబాదీ అమ్మాయి సృజన

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: నగరానికి చెందిన యువ క్రికెటర్ ఎడ్ల సృజన అరుదైన అవకాశం దక్కించుకుంది. ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్)లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఇప్పటివరకు సపోర్ట్ బౌలర్‌గా ఉన్న సృజన, ఇప్పుడు ఏకంగా ప్రధాన జట్టులోకి ఎంపికైంది. మరో హైదరాబాదీ క్రీడాకారిణి ఎం. మమత గాయపడటంతో, ఆమె స్థానంలో సృజనకు ఈ అవకాశం లభించింది. వడోదరలో జరుగుతున్న ఈ టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లకు సృజన జట్టుతో కలిసి ఆడనుంది. ఈ సందర్భంగా సృజన తన ఆనందాన్ని పంచుకుంటూ.. "ఇది ఒక ఊహించని పెద్ద సర్ప్రైజ్. ఇప్పటివరకు సపోర్ట్ బౌలర్‌గా జట్టుతో ఉండటమే గొప్ప విషయంగా భావించాను. ఇప్పుడు ప్రధాన జట్టులో అవకాశం రావడం ఒక సవాల్‌తో కూడుకున్న బాధ్యత. నాకు అవకాశం వచ్చి నప్పుడు ఖచ్చితంగా రాణించి, అందరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను" అని తెలిపింది. 20 ఏళ్ల సృజన మీడియం పేస్ బౌలర్. తక్కువ పరుగులిస్తూ వికెట్లు తీయడం (ఎకానమీ రేట్) ఈమె ప్రత్యేకత. వివిఎస్ లక్ష్మణ్ వంటి దిగ్గజాలను అందించిన సికింద్రాబాద్‌లోని ప్రఖ్యాత సెయింట్ జాన్స్ కోచింగ్ ఫౌండేషన్‌లో ఈమె శిక్షణ పొందింది. వేగంగా బౌలింగ్ చేస్తూనే, ఖచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ మెయింటైన్ చేయడం తన బలమని సృజన నమ్ముతుంది. ఈమె కస్తూర్బా కాలేజీ విద్యార్థిని. తన ఎదుగుదలకు తల్లిదండ్రులు (రిటైర్డ్ రైల్వే ఉద్యోగి అయిన తండ్రి, గృహిణి అయిన తల్లి), కోచ్‌ల ప్రోత్సాహమే కారణమని సృజన తెలిపింది.

జూబ్లీహిల్స్‌లో న్యాయవాదిపై కేసు నమోదు

జూబ్లీహిల్స్, జనవరి 24, ప్రభాతవార్త: జూబ్లీహిల్స్ ప్రాంతంలో అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి ఆస్తి ధ్వంసానికి పాల్పడిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 33లోని ఓ నివాసంలోకి న్యాయవాది సహా గుర్తు తెలియని వ్యక్తులు బలవంతంగా ప్రవేశించి విధ్వంసం సృష్టించారు. ఎస్ట్రిప్షన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ సాగంటి సుబ్బారెడ్డి (54) ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఈ నెల 22న న్యాయవాది ఎం.కె. ప్రమీలా దేవి ఇతర వ్యక్తులు, కార్పెంటర్‌తో కలిసి అనుమతి లేకుండా ఇంట్లోకి ప్రవేశించారు. గాజు పలకలు పగులగొట్టి ప్రధాన ద్వారాన్ని బలవంతంగా తెరిచారు. విధుల్లో ఉన్న వాచ్‌మన్ దుర్గారావును బెదిరించి, అతని మొబైల్ ఫోన్‌ను బలవంతంగా తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న బాధితుడు డయల్-100కు సమాచారం ఇవ్వడంతోపాటు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రారంభమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టం బచావో సంగ్రామ్ యాత్ర

చార్మినార్ వద్ద జరిగిన ఎంజిఎన్ఆర్ఈజిఏ బచావో సంగ్రామ్ యాత్రలో పాల్గొన్న మాజీ పీసీసీ అధ్యక్షులు వి.హనుమంతరావు, ఏఐసిసి కార్యదర్శి సచిన్‌సావంత్, డిసిసి అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైఫుల్లా

చార్మినార్, జనవరి 24 ప్రభాతవార్త : కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టంను నిర్వీర్యం చేస్తుందోన్న ఆరోపణలకు నిరసనగా శనివారం హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి సయ్యద్ ఖాలీద్ సైఫుల్లా ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద ఎంజిఎన్ఆర్ఈజిఏ బచావో సంగ్రామ్ యాత్ర ప్రారంభం అయ్యింది. చార్మినార్ నుంచి పురానాపూల్ వరకు, యాకుత్‌పుర నియోజకవర్గంలో సింగరేణి కాలనీ నుంచి సంతోష్ నగర్ చౌరస్తా వరకు యాత్ర కొనసాగింది. ఏఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్, మాజీ పీసీసీ అధ్యక్షులు వి.హనుమంతరావు చార్మినార్ వద్ద జరిగిన ఎంజిఎన్ఆర్ఈజిఏ బచావో సంగ్రామ్ యాత్రలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ పిసిసి అధ్యక్షులు వి.హనుమంతరావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అన్ని రంగాలలోను విఫలమైందని తెలిపారు. ఏఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్ మాట్లాడుతూ కొత్త వేతన విధానంలో భద్రత లేకపోవడంపై ఆంధోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైఫుల్లా, హైదరాబాద్ మార్కెట్ వైస్ ఛైర్మన్ కోట్ల శ్రీనివాస్, పిసిసి ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్, చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్, మాజీ పిసిసి కార్యదర్శి భీమ్ అర్జున్‌రెడ్డి, కె.రవిరాజ్, , మామిడి కృష్ణ కుమార్. కె.వెంకటేష్, మల్లిఖార్జున్, అబ్దుల్ ఖదీర్, యూసుఫ్ దానిష్, అరుణ్ ఠాకూర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

స్వామి కళ్యాణ దర్శన భాగ్యంతో ఆధ్యాత్మిక అనుభూతి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

జగద్గిరిగుట్ట, జనవరి 24, ప్రభాతవార్త శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ దర్శన భాగ్యంతో మనసును పవిత్రం చేసి, ఆధ్యాత్మిక అనుభూతిని ప్రసాదిస్తుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట కొండపై శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 55వ బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ మహిమాన్విత శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ దర్శన భాగ్యంతో ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం చేకూరాలని అన్నారు. బ్రహ్మోత్సవాలలో స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర

బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి వివేకానంద

స్వామి దేవస్థానం చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు వేణు గౌడ్, రవీందర్, సంజీవ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, బాబు గౌడ్, బండ మహేందర్, బ్రహ్మానంద చారి, మల్లేష్ గౌడ్, మెట్ల శ్రీను, ప్రభాకర్, వెంకటేష్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను, నాగరాజు, జయకృష్ణ, మనోజ్, బిఎస్ఆర్ నాని, సాజిద్, గిరి, హనుమంత్, రాము, చంద్రశేఖర్, త్రివేణి పాల్గొన్నారు.

గోపాలమిత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

చిక్కడపల్లి జనవరి 24,ప్రభాతవార్త : గోపాలమిత్రుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, యువజన సర్వీసులు, క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. శనివారం గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి వాకిటి శ్రీహరి తో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి , మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో పాటు పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ గోపి లను కలిశారు. నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సింగం రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ యల్లంముళ్ళ శంభులింగం, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, గౌరవ అధ్యక్షులు శ్రీరాములు, ఉపాధ్యక్షులు వెంకన్న నాయక్, అశోక్ గౌడ్ తదితరులు మంత్రులకు అభినందనలు తెలిపారు. అసోసియేషన్ నాయకులు గోపాలమిత్రులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను మంత్రుల దృష్టికి

శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు

తీసుకెళ్లారు. గోపాలమిత్రుల వేతనాలు పెంచాలని, ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి, వారి బతుకుల్లో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం చొరవ చూపాలని విన్నవించారు. సమస్యల పరిష

సమతా కుంభ్-2026కు కేశవగిరి చెన్నకేశవస్వామికి ఆహ్వానం

- పత్రికను సమర్పించిన ఆహోబిలం జీయర్ స్వామి

కేశవగిరిపైని చెన్నకేశవస్వామిని దర్శించుకున్న ఆహోబిలం జీయర్ స్వామి

చాంద్రాయణగుట్ట, జనవరి 24, ప్రభాతవార్త : నగర శివారు శంషాబాద్, ముచ్చింతల్ శ్రీరామనగరంలోని శ్రీ రామానుజాచార్య-108 దివ్యదేశాల నాల్గవ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 30వ తేదీ శుక్రవారం నుండి ఫిబ్రవరి 9వ తేదీ సోమవారం వరకు నిర్వహిస్తున్న సమతా కుంభ్-2026కు పాతబస్తీ చాంద్రాయణగుట్ట కేశవగిరిపై వెలసిన స్వయంభుః శ్రీ లక్ష్మీచెన్నకేశస్వామికి ఆహ్వాన పత్రిక అందజేశారు. శ్రీరామనగరం నుండి విచ్చేసిన అహోబిలం జీయర్ స్వామి కరకమలముల మీదుగా వేదపండితుల వేదమంత్రాల నడుమ ఆహ్వాన పత్రికను స్వామివార్లకు సమర్పించారు. అందులోని విషయాన్ని స్వామివార్లకు నివేదించారు. అనంతరం స్వామి వారి సమ్మతిని వివరిస్తూ అర్చక స్వాములు కంజర్ల ప్రతాపాచార్యులు తిరిగి పత్రికను చదవి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శివరుద్రప్ప, కేంద్ర సమాచార మాజీ కమిషనర్ మాడ భూషి శ్రీధర్, మాజీ చైర్మన్లు ఎం.మహేష్ గౌడ్, జుర్కి రాజేందర్, కె.నాగరాజ్, ప్రతినిధులు ఎం.ప్రభాకర్‌రాజ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు అహోబిలం జీయర్ స్వామి ఆలయంలోని లక్ష్మీచెన్నకేశవస్వామిని, గోదాదేవిని, చతుర్భుజ ఆంజనేయ స్వామిని దర్శించుకొని పూజించారు. అనంతరం ఆలయ ప్రతినిధులను, భక్తులను అనుగ్రహిస్తూ పండ్లను అందజేసి ఆశీర్వచనాలు పలికారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు

అంబర్‌పేటలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌లు

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త

అంబర్‌పేట్ డివిజన్ పరిధిలోని పటేల్‌నగర్‌లో శనివారం రూ. 37 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు పనులను అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు. అంబర్‌పేట కార్పొరేటర్ ఈ.విజయ్‌కుమార్‌గౌడ్, పలువురు ప్రభుత్వ అధికారులతో కలిసి ఆయన ఈ పనులను చేపట్టారు. అంతకు ముందు పటేల్ నగర్ బస్తీలో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అంబర్‌పేట నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు నెలకొన్న నేరుగా తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్, ఏఈ పవన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గా, జలమండలి అధికారులు ఏఈ ప్రదీప్, విద్యుత్ శాఖ అధికారులు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనయ్య,ఏఈ శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కాలనీ నివాసులు పాల్గొన్నారు

30 నుండి వెంకటేశ్వర దేవస్థానం 24వ బ్రహ్మోత్సవాలు

1వ వార్డు న్యూ సిటీ కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లి న్యూ సిటీ కాలనీలో ప్రసిద్ధి గాంచిన శ్రీవెంకటేశ్వర దేవస్థానం 24వ బ్రహ్మోత్సవ వేడుకలు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు జరగనున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. శనివారం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వేడుకల కరపత్రాలను జంపన చేతుల మీదుగా ఆవిష్కరించారు. నాయకులు రాంమోహన్ రావ్,యాదయ్య, లక్ష్మణ్, ఆలయ ప్రధాన అర్చకులు పవన్ కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

దాసారం గుడిసె వాసులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే తలసాని

ఎమ్మెల్యే తలసానికి వినతిపత్రం అందజేస్తున్న దాసారం గుడిసెవాసులు

కంటోన్మెంట్,జనవరి 24 ప్రభాతవార్త: సనత్ నగర్ నియోజకవర్గంలోని దాసారం గుడిసె వాసులకు ఎల్లప్పుడు అండగా ఉంటూ పునరావాసం కల్పించేందుకు కృషి చేస్తామని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. 25 సంవత్సరాలకు పైగా 300 కుటుంబాలు దాసారం బస్తీలో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఆ స్థలాన్నీ ఆక్రమించుకునేందుకు ఓ ప్రైవేట్ వ్యక్తి ఖాళీ చేయించడానికి బలవంతం చేస్తున్నాడని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. ఎవరికి బయపడకూడదని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు తిమ్మప్ప,సురేశ్,తిరుమలయ్య, సూరి,రవి తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయానికి కీర్తి తీసుకురావాలి : విసి నిత్యానంద రావు

నిజాంపేట్, జనవరి 24, ప్రభాతవార్త : ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి, విశ్వవిద్యాలయానికి కీర్తి తీసుకురావాలని విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ) నిత్యానంద రావు కోరారు. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి జనవరి 27 నుంచి ఫిబ్రవరి 5, 2026 వరకు మైసూర్‌లో నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్ ఫర్ మెన్ పోటీల్లో పాల్గొనేందుకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం క్రికెట్ జట్టును ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు సంబంధించి నిర్వహించిన సెలక్షన్ ట్రయల్స్‌లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జట్టుగా ఎంపిక చేసినట్లు వారు వెల్లడించారు. ఎంపికైన క్రీడాకారులు క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ దక్షిణ భారత స్థాయిలో విశ్వవిద్యాలయ ప్రతిష్టను మరింత పెంచుతారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ) నిత్యానంద రావు, రిజిస్ట్రార్ హనుమంతరావు జట్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. డి. వాసరం - కెప్టెన్, పి. ప్రవీణ్ - వైస్ కెప్టెన్, హెచ్. మనోజ్ - వికెట్ కీపర్, సి. వినోద్, ఎస్. సిద్ధార్థ, ఎం. అరుణ్ - వికెట్ కీపర్, సి. జీవన్ - వికెట్ కీపర్, విజయ్ కుమార్, శ్రీనివాస్, ఆర్. శ్రీకాంత్, భరత్, మహేష్, రాజు, ఉదయ్ కుమార్, జె. వినోద్ లు ఎంపికయ్యారు.

సామాజిక సేవలో దక్షిణ భారత కన్యాకుబ్జ సభ భూమిక కీలకం

చాంద్రాయణగుట్ట, జనవరి 24, ప్రభాతవార్త : సామాజిక సేవాలో దక్షిణ భారత కన్యాకుబ్జ సభ కీలక భూమిక పోషిస్తుందని ఆ సభ అధ్యక్షులు డాక్టర్ రామ్ కుమార్ తివారి, ఉపాధ్యక్షులు రాకేష్ తివారిలు తెలిపారు. బసంత పంచమిని పురస్కరించుకొని ఉప్పుగూడ అంబికా నగర్‌లోని కన్యాకుబ్జ భవన్‌లో సామూహిక యజ్ఞోపవీత ధారణ (ఉపనయన మహోత్సవం) కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. పూజార్లు పండిట్ బిర్జ్‌కిశోర్ తివారి, పండిట్ కిరణ్ కుమార్ జోషి, అతుల్ శుక్లా, మానస్ తివారీల వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ బాలురు ధనుష్ ప్రసాద్ తివారి, ప్రణయ్ శుక్లా, శిఖర్ తివారి, పి.సంస్కార్, కబీర్ శర్మ, భూపేష్ శర్మ, లోకేష్ శర్మ, రుద్రాంశ్ శర్మ, కృష్ణామిశ్రా, పృథ్విక్ తివారి, ఆదిత్య తివారి, అశీష్, అభిషేక్, శ్రీకాంత్ కులకర్ణి, బి.చేతన్ సింధ్, హేమంత్ సింధ్, పాండే శివాష్, అభినవ్ తివారి, ప్రధాన్ కుమార్ శుక్లా, వినయ్ కుమార్ శుక్లా, సాయి దత్ శుక్లా, ఆద్యితి కృష్ణ మిశ్రా, ఆషాక్, ఆదిత్య తివారిలు దూబే బ్రహ్మచర్యంలోకి వెళ్ళి యజ్ఞోపవీతం ధరించారు. ఈ సందర్భంగా రామ్‌కుమార్ తివారి, రాకేష్ తివారీలు మాట్లాడుతూ ప్రతియేడు ఎంతో మంది బాలురకు ఉపనయన వేడుక నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సామాజిక సంక్షేమానికి సభ నిరంతరం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఉపనయనం జరిగిన బాలురను తల్లిదండ్రులతో కలిసి సన్మానించి ఆశీర్వనచనాలు పలికారు. బహుమతులు అందజేశారు. నిర్వాహకులు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సభ ప్రధాన కార్యదర్శి విజయ్‌పాల్ పాండే, కోశాధికారి గోపాల్ ప్రసాద్ శుక్లా, సంస్థాగత మంత్రి బాల ప్రసాద్ తివారి, మహిళా శాఖ మంత్రి శోభా దూబే, యువజన శాఖ మంత్రి జై శంకర్ ప్రసాద్, ప్రచార మంత్రి రాజేంద్ర ప్రసాద్ తివారి, ప్రజా సంబంధాల మంత్రి వినోద్ ప్రసాద్ తివా రి, ఆర్గనైజింగ్ మంత్రి సూర్య ప్రకాష్ శుక్లా, ఏర్పాట్ల మంత్రి దుర్గా ప్రసాద్ మిశ్రా, ప్రత్యేక ఆహ్వానితులు ప్రేమ్ సుందర్ శుక్లా, ప్రత్యేక కార్యదర్శి రాహుల్ మిశ్రా, శ్రీదత్ శుక్లా, లక్ష్మీనారాయణ అవస్థి, మోహన్ సింగ్, నిర్దోష్, సుమారు 500 మంది ఈ వేడుకలలో పాల్గొన్నారు.

సామూహిక యజ్ఞోపవీత వేడుకలలో దక్షిణ భారత కన్యాకుబ్జ సభ అధ్యక్షులు డాక్టర్ రామ్‌కుమార్ తివారి, ఉపాధ్యక్షులు రాకేష్ తివారి తదితరులు.

సైబర్ మోసాలపై అవగాహన తప్పనిసరి : క్రైమ్ డిసిపి అరవింద్ బాబు

మెహిదీపట్నం, జనవరి 24, ప్రభాతవార్త : సైబర్ మోసాలపై ప్రజలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని క్రైమ్ డిసిపి వి అరవింద్ బాబు అన్నారు. సైబర్ మోసాలను నివారించడంలో మరియు ఆర్థిక నష్టాలను తగ్గించడంలో ప్రజలకు అవగాహన మరియు సకాలంలో ఫిర్యాదు చేయడం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. జాగృత హైదరాబాద్ సురక్షిత హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గోల్కొండ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పి. సైదులు ఆధ్వర్యంలో గోల్కొండ కోట వద్ద సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రైమ్ డిసిపి వి అరవింద్ బాబు, గోల్కొండ జోన్ డిసిపి జి. చంద్రమోహన్, టోలిచౌకి డివిజన్ ఏసిపి సయ్యద్ ఫయాజ్ లు హాజరై మాట్లాడారు.. నేడు సమాజంలో సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతుండడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. సైబర్ మోసాలకు గురి అయిన బాధితులు వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 కు కాల్ చేయాలని కోరారు. హెల్ప్ లైన్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. డయల్ 1930 ద్వారా తక్షణ ఫిర్యాదు చేయడం వల్ల మోసపూరిత లావాదేవీలను నిలిపివేయడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. పోలీసు అధికారులు హైదరాబాద్ సిటీ పోలీసుల అంతర్గత సైబర్ నేరాల నివారణ మరియు అవగాహన కార్యక్రమమైన సి. మిత్ర ప్రోగ్రాం గురించి వివరించారు. ఈ కార్యక్రమం కింద శిక్షణ పొందిన పోలీసు సిబ్బంది సైబర్ మిత్రులుగా వ్యవహరిస్తూ పోలీస్ స్టేషన్ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఫిర్యాదులను ఎఫ్ ఐ ఆర్ లు గా మారుస్తూ పౌరులకు సహాయం చేస్తారన్నారు. అదేవిధంగా పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థుల్లో సైబర్ అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన సైబర్ సింబాస్ కార్యక్రమం గురించి వివరించారు. కార్యక్రమంలో గోల్కొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ మోసాల గురించి ప్రజలకు వివరిస్తున్న డిసిపి చంద్రమోహన్.

అడ్డగుట్ట అభివృద్ధికి నిరంతరం కృషి : లింగాని ప్రసన్న

కంటోన్మెంట్,జనవరి 24 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్ లోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆమె అడ్డగుట్ట బి సెక్షన్ మెట్ల దారిలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాడైన మెట్లను మరమ్మత్తు చేయించాలన్నారు. అడ్డగుట్టలో కొనసాగుతున్న మల్టీపర్‌పస్ ఫంక్షన్ హాల్ పనులను వేగవంతం చేయాలని,త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఏఈ శ్రవంతి, బిఆర్ఎస్ నాయకులు పెండెం మనోహర్, నక్క మధు, లింగాని శ్రీను, వడ్డెర ఎల్లయ్య, దేవయ్య, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యే సమాజాభివృద్ధికి పునాది : కంచి మహేందర్

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ చేసిన కంచి మహేందర్

మూసాపేట్, జనవరి 24, ప్రభాతవార్త

విద్యే సమాజాభివృద్ధికి పునాది అని కంచి మహేందర్ అన్నారు. శనివారం కుకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని గౌతమ్‌నగర్ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంచి మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు స్వయంగా స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా కంచి మహేందర్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల చదువుకు తోడ్పడాలనే లక్ష్యంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తే వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు విద్యార్థులను అభినందించి, చదువులో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. స్కూల్ బ్యాగులు అందుకోవడంతో విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసిందని, ఇలాంటి కార్యక్రమాలు వారికి మరింత ప్రేరణనిస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్లేష్, మోర అశోక్, ప్రమోద్, సురేష్, బేతి రమేష్, రాధేశ్యామ్, చిన్న, నాగరాజ్, నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గొప్ప దార్శనికుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ : కాంతి కిరణ్

నిజాంపేట్, జనవరి 24, ప్రభాతవార్త : దేశం యొక్క చతుర్ముఖ అభివృద్ధి, ప్రజల శాశ్వత సంక్షేమమే లక్ష్యంగా 1965లో ఏకాత్మ మానవతా దర్శన్ తత్వాన్ని పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రవేశపెట్టారని బీజేపీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ అన్నారు.విజయవాడలో జనవరి 23, 24 తేదీల్లో ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏకాత్మ మానవతా దర్శన్ జాతీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1965లో విజయవాడలో జరిగిన జనసంఘ్ 12వ జాతీయ మహాసభకు 60 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతా దర్శన్ తత్వం మనిషిని ఆర్థిక, మానసిక, సాంస్కృతిక కోణాల్లో సమగ్రంగా అభివృద్ధి చేసే దార్శనిక ఆలోచనగా నిలిచిందని చెప్పారు. ఈ సదస్సు ఏపీ బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ అధ్యక్షతన విజయవంతంగా జరిగిందని, పాల్గొన్న ప్రతినిధులకు చక్కటి వసతులు కల్పించిన ఏపీ బీజేపీ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ మోర్చా నాయకులు కాంచన కృష్ణ, దాసి నాగరాజు, కాసిపేట శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి : బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 24, ప్రభాతవార్త : టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అధ్యక్షతన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ముసాపేటలోని పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్‌లో శనివారం జరిగింది. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలను నాయకులను సిద్ధం చేసేందుకు ఈ సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు పూర్తిస్థానాలు గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై వారి నుండి సలహాలు సూచనలు సేకరించారు. బూత్ లెవెల్ కమిటీలను నియమించేందుకు త్వరలో డివిజన్ స్థాయి నాయకులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా బండి రమేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవడం, అర్హులైన లబ్ధిదారులందరికీ వాటి ఫలాలు అందేలా చూడటం కార్యకర్తల బాధ్యత అని రమేష్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవ్ దళ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేష్

శ్రీవిద్య స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త : విద్య, జ్ఞానాలకు అధిష్ఠాత్రి అయిన చదువుల తల్లి సరస్వతి దేవిని స్మరించుకునే వసంత పంచమి పర్వదినాన్ని డాక్టర్ ఏఎస్‌రావునగర్‌లోని శ్రీవిద్య స్కూల్‌లో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శారదా రాజేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ఆధ్యాత్మిక వాతావరణంలో సాగాయి. వసంత పంచమి సందర్భంగా వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన హోమం, పూజ కార్యక్రమాలు పాఠశాల ప్రాంగణాన్ని భక్తిమయంగా మార్చాయి. .అనంతరం సరస్వతి దేవికి పుష్పాలు, పండ్లు సమర్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని సరస్వతి వందనాలు పాడుతూ కార్యక్రమాలకు మరింత శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శారదా రాజేశ్వర్ మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాల్లో జ్ఞానం, క్రమశిక్షణ, సంస్కారాలు అత్యంత ముఖ్యమని అన్నారు. వసంత పంచమి వంటి పర్వదినాలు విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు చదువుపై మరింత ఆసక్తి కలిగిస్తాయని పేర్కొన్నారు. సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు, భక్తి గీతాలు, శ్లోక పఠనం నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీర్వచనాలు అందించి చదువులో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. విద్యా సంస్థల్లో సంప్రదాయ పండుగల నిర్వహణ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని, భవిష్యత్తు తరాలకు భారతీయ సంస్కృతి విలువలను చేరువ చేస్తుందని పాల్గొన్న ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

డాక్టర్ ఏఎస్‌రావునగర్‌లోని శ్రీ విద్య స్కూల్‌లో వసంత పంచమి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

లేబర్ కోడ్ల అమలును తక్షణమే రద్దు చేయాలి : సిఐటియు

సమ్మె నోటీస్ అందజేస్తున్న దృశ్యం

నిజాంపేట్, జనవరి 24, ప్రభాతవార్త

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12, 2026న జరగనున్న దేశవ్యాప్త సమ్మె సందర్భంగా జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ కార్యాలయంలో శనివారం మేనేజర్ రమేష్‌కు సమ్మె నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జి. వెంకటరాజ్యం, అధ్యక్షులు రాథోడ్ సంతోష్, ప్రధాన కార్యదర్శి పెంటయ్యలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాల స్థానంలో తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ల అమలుకు 2025 నవంబర్ 21న జారీ చేసిన నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ సవరణ చట్టం-2025ను ఉపసంహరించుకోవాలని, పేదలకు ఉపాధి హామీ కల్పిస్తున్న మేనేజర్ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల కార్మిక వర్గం, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి 12న ఒక్కరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మెలో జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ అందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా కమిటీ తరపున పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ మున్సిపల్ నాయకులు లింగమ్మ, నాగలక్ష్మి, నాగ శేషు, స్వామి, తిరుపతి పాల్గొన్నారు.

నిమ్స్‌లో సివిటిఎస్ బూట్ క్యాంప్-2026 ప్రారంభం

సీవీటీఎస్ కార్యశాలలో పాల్గొన్న డాక్టర్ నగరి బీరప్ప, నవాబ్ నజాఫ్‌గఢ్ అలీ ఖాన్, డా. అభా చంద్ర, డా. ఎన్. సత్యనారాయణ తదితరులు

జూబ్లీహిల్స్, జనవరి 24, ప్రభాతవార్త: నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్), హైదరాబాద్ లో కార్డియోవాస్క్యులర్ అండ్ థొరాసిక్ సర్జరీ (సీవీటీఎస్) విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సీవీటీఎస్ బూట్ క్యాంప్ -2026 కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. రెండు రోజులపాటు ఈ కార్యక్రమం ఈ ఇంటెన్సివ్ అకాడెమిక్ కార్యక్రమం జరగనుంది. రిసెట్, రీఇన్నోవేట్, రిఫైన్ అనే థీమ్‌తో రూపొందించిన ఈ బూట్ క్యాంప్‌లో ఆధునిక కార్డియోవాస్క్యులర్, థొరాసిక్ శస్త్రచికిత్సా పద్ధతులు, కార్డియోథొరాసిక్ వైద్యంలో చోటుచేసుకుంటున్న తాజా మార్పులు, ఆధునిక వైద్య సాంకేతికతలపై విస్తృత చర్చలు, ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌కు చెందిన హెచ్.ఈ.హెచ్. నిజాం వారి మనవడు నవాబ్ నజాఫ్‌గఢ్ అలీ ఖాన్, లక్నోలోని ఇంటిగ్రల్ యూనివర్సిటీ వైద్య మరియు ఆరోగ్య శాస్త్రాల విభాగం డీన్ డా. అభా చంద్ర సంయుక్తంగా ప్రారంభించారు. సీవీటీఎస్ విభాగాధిపతి డా. ఎం. అమరేష్ రావు, నిమ్స్ డైరెక్టర్ డా. ఎన్. భీరప్ప, డీన్ డా. లిజా రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎన్. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహక కమిటీ మాట్లాడుతూ, శిక్షణా విధానాలను వాస్తవ శస్త్రచికిత్స అనుభవంతో అనుసంధానం చేస్తూ, మెంటార్‌షిప్, సమన్వయపూర్వక అభ్యాసానికి ఈ బూట్ క్యాంప్ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ విద్యార్థులు, ఎంఎస్, పోస్ట్‌ఎంఎస్ శిక్షణార్థులు, ఎంసీహెచ్ రెసిడెంట్లు, యువ సీవీటీఎస్ శస్త్రచికిత్స నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, ఈ వర్క్‌షాప్‌లో 350 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు

జలవిహార్‌లో జరిగిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్

పెన్షనర్ల సంక్షేమానికి కృషి : అధ్యక్షుడు భరత్ రెడ్డి

పెన్షనర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు మారం భరత్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కే. మదన్మోహన్ రావు, సెక్రటరీ జనరల్ చోళ ఓం ప్రకాష్ యాదవ్, కోశాధికారి జి. ప్రసాదరావు తదితరులు

మలక్ పేట, జనవరి 24, ప్రభాతవార్త: పెన్షనర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారం భరత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ మలక్‌పేట్ వారి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి 2026 డైరీ, 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ మారం భరత్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కే. మదన్మోహన్ రావు, సెక్రటరీ జనరల్ చోళ ఓం ప్రకాష్ యాదవ్ కోశాధికారి జి. ప్రసాదరావుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డి. సుధాకర్ , కే. లక్ష్మయ్య, రాష్ట్ర మహిళా ఫోరం చైర్మన్ ఉమా దేవి లు ముఖ్య అతిథులుగా హాజరై డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కటారి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమం ఆహూతులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పెన్షనర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పెన్షనర్లు పాల్గొన్నారు.

దివ్యాంగుల అభ్యున్నతి కోసం కృషి : చైర్మన్ వీరయ్య

దివ్యాంగుల నాయకులతో సమావేశాన్ని నిర్వహిస్తున్న వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ ముత్తునేని వీరయ్య

మలక్ పేట, జనవరి 24, ప్రభాతవార్త: దివ్యాంగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తామని వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ ముత్తినేని వీరయ్య పేర్కొన్నారు. మలక్ పేట నల్గొండ చౌరస్తా లోని తెలంగాణ వికలాంగుల రాష్ట్ర కార్యాలయంలో పలు సమస్యలపై చైర్మన్‌ను కలవడానికి విచ్చేసిన వికలాంగుల నాయకులతో వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య సమావేశమై సానుకూలంగా స్పందించి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అతి త్వరలో వికలాంగుల చెంతకి వీరయ్య అనే కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంతో ప్రతి వికలాంగుడి సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఉత్తర, దక్షణ తెలంగాణలో రెండు రెండు రోజుల చొప్పున వారానికి 4 రోజులు బస చేస్తానని వివరించారు. వికలాంగుల కార్పోరేషన్ కార్యాలయంలో నెలలో మొదటి బుధవారం, మూడవ బుధవారాలలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వికలాంగుల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికిపాటుబడుతానని పేర్కొన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో పర్సనల్ సెక్రటరీ వెంబడి అభిలాష్8106391043, ఇంచార్జ్‌గిరిరజిని 9959583502లుఅందుబాటులో ఉంటారని తెలిపారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

అరవై అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి తదితరులు

మలక్ పేట, జనవరి 24, ప్రభాతవార్త: వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధన పాటించాలని కాసాని బ్రహ్మ మురారి పేర్కొన్నారు. చాదర్ ఘాట్ జంక్షన్ లో చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ కాసాని బ్రహ్మ మురారి ఆధ్వర్యంలో మలక్ పేట్ ట్రాఫిక్ పోలీసులతో కలిసి అరవై అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి వాహనదారులకు ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్టులు ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలను ఇవ్వవద్దని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు భరత్ కుమార్, కల్పనా, సురేష్ రెడ్డి, ఏల కృష్ణ, కృష్ణారెడ్డి ట్రాఫిక్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

గుడిసె వాసులకి మౌలిక వసతులు కల్పించాలి : రవీంద్ర చారి

సభలో మాట్లాడుతున్న రవీంద్రాచారి

హయత్ నగర్, జనవరి 24 ప్రభాతవార్త : దేశ పౌరులందరికి పాలకులే మౌలిక వసతులను కల్పించాలన్న రాజ్యాంగ సూత్రానికి కట్టుబడి కుంట్లూరు భూదాన భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలందరికీ ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాది రెడ్డి డిమాండ్ చేశారు. రావి నారాయణరెడ్డి ఫెజ్ 3 భూ పోరాట కేంద్రంలో పార్టీ అబ్దుల్లాపూర్‌మెట్ మండల సమితి కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్ శనివారం రాత్రి జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ.... వంద ఎకరాల భూదాన భూమిని భూస్వాములు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకోవాలని చూస్తుంటే సీపీఐ మాత్రం అక్రమ కేసులకు భయపడ కుండా నిరుపేదలకి గూడు కల్పించేం దుకు పోరాటం చేస్తోంద న్నారు. రాజధాని కూత వేటు దూరంలో ఆరువేలకు పైగా నిరుపేద కుటుంబాలు చీకట్లో పసి పిల్లలతో బతుకుతున్నాయని... వాళ్లందరికీ ప్రభుత్వం వెంటనే కరెంటు, నీటి సరఫరాను ఏర్పాటు చేసిన ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, కేతరాజు నరసింహ, శ్రీదేవి, అరుణ, నవనీత, వేణు, పొన్నాల యాదగిరి పాల్గొన్నారు.

బాలాపూర్‌లో ధర్మ రక్షణ సభ విజయవంతం

సరూర్‌నగర్, జనవరి 24 ప్రభాతవార్త: అంతర్గత భద్రత, సమాజానికి సవాల్‌గా మారిన బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లిం చొరబాటుదారులను అరెస్టు చేసి వారి దేశాలకు తిప్పి పంపాలనే డిమాండ్‌తో ఉద్యమానికి శ్రీకారం చుడుతూ శనివారం హైదరాబాద్ బాలాపూర్‌లో గణేష్ సేన, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జాగో భాగ్యనగర్.. ఛలో బాలాపూర్ నినాదంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ధర్మరక్షణ సభ విజయవంతం అయ్యింది. గత కొన్ని రోజులుగా సభ కోసం నిర్వాహకులు విస్తృతంగా చేసిన ప్రయత్నాలు సఫలమయ్యాయి. రాజస్థాన్ నుండి ప్రధాన వక్తగా ఆచార్య గిరిధర్ విచ్చేసి పాల్గొన్న ఈ సభకు దాదాపు పది వేల మంది ప్రజలు హాజరైనట్లు తెలుస్తోంది. అన్నిదారులు బాలాపూర్ వైపే అన్నట్లు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు, యువకులు సభకు తరలివచ్చారు. సుమారు పద్దెనిమిది ఎకరాల వరకు ఉన్న విశాలమైన ప్రదేశంలో నిర్వాహకులు సభ కోసం అన్ని ఏర్పాట్లు చేయడంతో సభ సజావుగా సాగింది. పోలీసుల సూచనలు పాటించిన గణేష్ ఉత్సవ సమితి హైకోర్టు అనుమతించిన ప్రకారం సాయంత్రం ఆరు గంటల లోపు సభను ముగించారు. సభలో రాజస్థాన్‌కు చెందిన ప్రఖ్యాత స్వామీజీ ఆచార్య గిరిధర్ స్వచ్ఛ హిందీలో ఉద్వేగ, ఉత్తేజపూరితంగా చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాక సభకు ప్రత్యేక ఆకర్షణ అయ్యింది. సభలో యువకులు పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ రాజాసింగ్ మాట్లాడాలని కోరడం గమనార్హం. కోర్టు షరతులు ఉన్నందున ఆయన అందరికీ

ధర్మ రక్షణ సభకు హాజరైన గోషామహల్ రాజాసింగ్‌ను భుజం తట్టి అభినందిస్తున్న ఆచార్య గిరిధర్ స్వామీజీ

అభివాదం చేసి మౌనంగా వేదికపై ఆసీనులు కావడం విశేషం. చిలుకూరి బాలాజీ దేవాలయ ప్రధాన పూజారి రంగరాజన్‌తో పాటు ఆదిత్య పరాశ్రీ స్వామీజీ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవరెడ్డి, మహేశ్వరం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్, సభ సమన్వయకర్త కొలను శంకర్‌రెడ్డి తదితరులు ఆకట్టుకునే ప్రసంగాలు చేశారు. చివరగా గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతన శశిధర్ సభలో తీర్మాణాలు చదివి వినిపించి సభను ముగించారు. కాగా వేలాది మంది హాజరైన ఈ సభ ప్రశాంతంగా ముగియడంతో పోలీసుల ఊపిరిపీల్చుకున్నారు. పటిష్ట బందోబస్తు కారణంగా ఎక్కడా సమస్యలు రాలేదు. చివరకు సభ పరిసరాల్లో రహదారుల్లో సైతం ట్రాఫిక్ జామ్‌లు కాకపోవడం విశేషం. కాషాయ పతాకాల రెపరెపలతో కళకళలాడగా చైతన్యపరిచే వివిధ నినాదాలతో సభ మార్మోగింది.

మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

నేరేడ్‌మెట్, జనవరి 24,ప్రభాతవార్త : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలు సంయుక్తంగా ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. అడవి రాజు అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి యువత ఓటరుగా నమోదు చేసుకుని బాధ్యతాయుతంగా ఓటు వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధ్యాపకులు ప్రొఫెసర్ టుడి వెంకట రెడ్డి మాట్లాడుతూ, ప్రతి పౌరుడు చైతన్యవంతమైన ఓటరుగా మారినప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. ఓటు హక్కు వినియోగంలో నిరక్ష్యం చేయకుండా ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. పొలిటికల్ సైన్స్ విభాగం అధ్యాపకులు ఓటరుగా నమోదు

విధానం, ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే పద్ధతి, అవసరమైన పత్రాల వివరాలను విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. అనంతరం విద్యార్థులతో జాతీయ ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తు కోసం మనం మేల్కొనాలి

ఎల్.బి.నగర్, జనవరి 24 ప్రభాతవార్త: జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ రేపటి మన పిల్లల భవిష్యత్తు కోసం నేడే మేల్కొందాం హిందువులారా కదిలిరండి అని బిజెపి సీనియర్ నాయకులు సుమన్ గౌడ్, క్రిష్ణ ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత, సామాజిక శాంతి, ధర్మ పరిరక్షణ వంటి కీలక అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో గణేష్ సేన సహకారంతో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్ ధర్మ రక్షణ సభకు చైతన్యపురి డివిజన్ కాషాయ కార్యకర్తలతో కలిసి వారు పెద్ద ఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్, రోహింగ్యా అక్రమ చొరబాటుదారుల అంశం దేశ భద్రత, స్థానిక వనరులపై ప్రభావం చూపుతోందన్న ఆందోళనల నేపథ్యంలో ఈ సమస్యపై ప్రజల్లో చట్టబద్ధమైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సభ ద్వారా స్పష్టం చేయబడిందన్నారు. రేపటి తరం భవిష్యత్తు సురక్షితంగా ఉండాలంటే సమాజం ఐక్యంగా నిలబడి, శాంతియుతంగా ధర్మ పరిరక్షణ దిశగా అడుగులు వేయాలన్నారు. దేశ సార్వభౌమాధికారం, సామాజిక సమతుల్యత, శాంతియుత సహజీవనం కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. అక్రమ చొరబాట్ల వంటి అంశాలపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు ప్రజల మద్దతు అవసరమన్నారు. ధర్మం, శాంతి, ఐక్యత అనే మూల సూత్రాలతోనే సమాజం ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పర్ల శివ, సత్యం , అర్జున్ , బాను, కమల్ , పురుషోత్తం ,వెంకటేష్ , శర్మ , భార్గవ్ , చింటూ , సందీప్ , నాగ , సాయి , రిషి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి తరలివెళ్తున్న సుమన్ గౌడ్, కృష్ణ ప్రకాష్

వెంకటసాయినగర్‌లో కొత్త కల్వర్టు పనులు : శ్రీవాణి

వెంకటసాయినగర్‌లో కల్వర్టు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

రామంతాపూర్,, జనవరి 24 ప్రభాతవార్త : రామంతపూర్ డివిజన్ వెంకటసాయినగర్ కాలనీలో కొత్తగా చేపడుతున్న బాక్స్ కల్వర్టు పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పలువురు కాలనీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రామంతాపూర్ భగాయత్ అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యత పాటించాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా పలు పనులు చేపడుతున్నామని తెలిపారు. మరో కొత్త కల్వర్టు నిర్మాణానికి ఎంపి ఈటల రాజేందర్ నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘం నేతలు సర్వ సత్తయ్య యాదవ్, గోపాల్, ఆర్.గోవింద్, సిహెచ్. శ్రీనివాస్ గౌడ్, ఎ.విజయేందర్ రెడ్డి, నవీన్, కీర్తి, అశోక్, బీరప్ప, నాగరాజు, మహేశ్వర్ రెడ్డి, ప్రభాకర్, సిరి నాగుల పరశు రాం, చారి, యాకాంత్‌రావు, నరేందర్,గణేష్,స్వామి పాల్గొన్నారు.

యువత సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

ఎల్.బి.నగర్, జనవరి 24 ప్రభాతవార్త: యువత సేవాగుణం అలవర్చుకొని, సమాజంలో పేదవర్గాలకు సహకారం అందించి ప్రోత్స హించాలని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ షెడ్, కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ను ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత డ్రగ్స్, మద్యం బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. విలాసాల వైపు వెళ్లకుండా వైశ్య యూత్ మంచి ఆలోచనలతో ఇలా సేవా కార్యక్రమాలు చేపట్టడం చాలా అభినందనీయమన్నారు. విద్య, వైద్యం ఖరీదుగా మారిన ఈ కాలంలో పేదలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్య, వైద్యం విషయంలో పేదలకు తగిన సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామారావు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, సీనియర్ నాయకురాలు నారపరాజు రజిని రావు, నాయకులు ఎండి షరీఫ్ ఎండి షరీఫ్, బొగ్గారపు శరత్ చంద్ర, బొగ్గారపు వరుణ్, సముద్రాల దేవేందర్, దైత లక్ష్మణ్, వంశీ, జహంగీర్ బాబా గౌడ్, శ్వేత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, మధు యాష్కి గౌడ్

బడంగ్‌పేట్ సర్కిల్‌లో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్

స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌ను పర్యవేక్షిస్తున్న బడంగ్‌పేట్ సర్కిల్ ఇంఛార్జి డిసి వెంకన్న

సరూర్‌నగర్, జనవరి 24 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ సర్కిల్‌లో ఇంఛార్జి డిప్యూటీ కమీషనర్ పి.వెంకన్న ఆధ్వర్యంలో శనివారం స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ డివిజన్లలో సానిటేషన్ సిబ్బంది పారిశుధ్య పనులు ముమ్మరంగా చేశారు. ఈ మేరకు ఇంఛార్జి డిసి పర్యటించి సిబ్బందికి దిశానిర్దేశనం చేశారు. తడి, పొడి చెత్తలను వేరు చేసి ఇళ్ళ వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిఇఇ అభినయ్‌కుమార్, ఎఇఇ గంగాప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ వంకాయల యాదగిరి, జూనియర్ అసిస్టెంటన నర్సింహ, పర్యావరణ ఇంజనీర్ రాము, వార్డు ఆఫీసర్లు, సానిటేషన్ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మ రక్షణ సభకు తరలివెళ్లిన మీర్‌పేట్, జిల్లెలగూడ నాయకులు

ధర్మ రక్షణ సభకు తరలివెళ్తున్న పసునూరి బిక్షపతిచారి, కోడూరు సోమేశ్వర్, చీలంపల్లి రాజశేఖర్ తదితరులు

సరూర్‌నగర్, జనవరి 24 ప్రభాతవార్త: బాలాపూర్‌లో శనివారం జరిగిన ప్రతిష్టాత్మక ధర్మ రక్షణ సభకు మీర్‌పేట్, జిల్లెలగూడల నుండి రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. మీర్‌పేట్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వారు కాషాయ జెండాలు పట్టి సభకు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చిల్లంపల్లి రాజశేఖర్, కోడూరు సోమేశ్వర్, భీమ్‌రాజ్, పల్లె జంగయ్యగౌడ్, పసునూరి బిక్షపతిచారి, తీగల సాయినాథ్‌రెడ్డి, కీసర హరినాథ్‌రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, బెల్లంకొండ నాగరాజు, విక్కీసాగర్ మహిళలు, పాల్గొన్నారు.

బాలాపూర్‌లో ధర్మరక్షణ సభకు జాతీయ పతాకాలతో తరలివెళ్తున్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి: వంగేటి ప్రభాకర్‌రెడ్డి, ఎర్ర జైహింద్, బండారి మనోహర్ తదితరులు

హరిహరపురం పార్కు ప్రారంభం

పార్కును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం. జనవరి.24.ప్రభాతవార్త. బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని హరిహర పురం కాలనీలో 18,37,400 లక్షలు రూపాయలతో అభివృద్ధి చేసిన పార్కును బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... దశలవారీగా కాలనీలో త్వరలోనే ఒకటొకటిగా ప్రతి అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శంకరయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు కేవీయన్ రెడ్డి, ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సందీప్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ సురేష్ కుమార్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్, దేవాలయ కమిటీ సభ్యులు మరియు కార్యవర్గ సభ్యులు జ్యోతి కుమారి, ధర్మరాజు, రాములు, ప్రభావతి, దేవేందర్, జనార్దన్ స్వామి, సుధాకర్ చారి, శంకర్ నాయక్, విష్ణువర్ధన్ రెడ్డి మరియు పార్టీ చేనేత మోర్చా కన్వీనర్ బొమ్మ రఘురాం నేత, సీనియర్ నాయకులు ప్రభాకర్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

నేరేడ్‌మెట్ బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం

నేరేడ్‌మెట్, జనవరి 24,ప్రభాతవార్త : సేవా భావంతో ముందుకు సాగుతున్న శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్ బస్టాండ్ వద్ద వారానికి ఒకసారి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 300 మందికి భోజనం వడ్డించారు. ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాలమల్లయ్య నేతృత్వంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, ట్రస్ట్ సభ్యులు సెర్ల అనిల్ తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, పేదలు, నిరాశ్రయులకు చేయూతనిచ్చే లక్ష్యంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించాలని పలువురు ఆకాంక్షించారు.

అధికారులతో జోనల్ కమిషనర్ సమీక్ష

తుర్కయంజాల్ జనవరి 24, ప్రభాతవార్త ఆదిభట్ల సర్కిల్15, డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, ఆధ్వర్యంలో అధ్యక్షతన అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ హాజరై మాట్లాడుతూ..అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌కు 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. అందరూ వార్డు అధికారులకు తమ తమ వార్డులలోని అక్రమ కట్టడాలను ఆపివేయుటకు, సానిటేషన్ పర్యవేక్షణ మరియు వార్డులోని అన్నీ విషయాలకు వార్డు అధికారులదే బాధ్యత అని సూచించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ లకు వీధి దీపాలను అమర్చుటకు మరియు పగటి వేళలలో వీధి దీపాలు వెలగరాదని, అన్నీ అత్యవసల పనులు, టెండర్ ద్వారా జరగాల్సిన పనులు అన్నీ వెంటనే ప్రారంబించాలని ఆదేశించారు. అన్ని శాఖల పిర్యాదులను (గ్రీవన్సెస్) వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఛలో బాలాపూర్‌కు మద్దతుగా ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి

సైదాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: బంగ్లాదేశ్ నుండి అక్రమ చొరబాటుదారులను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన జాగో భాగ్యనగర్–ఛలో బాలాపూర్‌కు మద్దతుగా హైద్రాబాద్–మేడ్చల్–మల్కాజ్‌గిరి–రంగారెడ్డి జిల్లాల టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం పాలక మండలి మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ప్రారంభిం చారు. కార్యక్రమంలో అశోక్ కుమార్, జగన్ గౌడ్, నరేం దర్ యాదవ్, శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, భాజా, మహేందర్ పాల్గొన్నారు.

గౌతమ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ క్లినిక్ క్యాలెండర్ ఆవిష్కరణ

గౌతమ్ ఫిజియోథెరపీ క్యాలెండర్ ఆవిష్కరణలో ఫిర్జాదిగూడ పట్టణ అధ్యక్షులు తుంగతుర్తి రవి , డాక్టర్ ఇమిడి రమేష్ ,పులసరి వీరయ్య తదితరులు

మేడిపల్లి ,జనవరి 24 ప్రభాతవార్త ; పిర్జాదిగూడలోని డాక్టర్ ఇమ్మడి రమేష్ స్థాపించబడిన గౌతమ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ క్లినిక్ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ఈరోజు ఆర్ వి ఫౌండేషన్, పిర్జాదిగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించబడింది. తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. గౌతమ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ సేవలు ఎంతో అమోగమనీయమైనవి అని కొనియాడుతూ పేదలకు తక్కువ ధరలకే వైద్యం అందించాలని డాక్టర్ ఇమ్మడి రమేష్ ని కో